10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 22 అక్టోబర్ 2024 | పేజీలు 8






ప్రభుత్వ భూముల్లో గెస్ట్‌హౌస్‌ల నిర్మాణాలు..

# రూ.100 కోట్లు విలువైన..!!

# ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్‌లు..!!

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ పిర్యాదు..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 21:**

కబ్జాదారుల కార్లలోనే చెట్టాపట్టాలు వేసుకుంటూ తిరుగుతున్న ఓ రెవెన్యూ అధికారికి, కొందరు ఉత్తములు అండగా నిలుస్తున్నారు.. తన కారు చెడిపోతే కారు ఎక్కాడని ఒకరు బుకాయిస్తుండగా..! ఒకే సామాజిక వర్గం కాబట్టి బంధువులు అయిఉండవచ్చు కదాని మరొకరు చెప్పడం మరీ బుజాన మోసుకెళ్తున్నట్లు ఉంది..! ఈ విషయంలో ఓ బీజేపి నాయకున్ని ఈ మధ్యనే ఫోన్‌లో ఇద్దరు ముగ్గురు ఉత్తములు నిలదీశారట.. ఇంకేముంది కబ్జాదారునికి, అధికారికి ఉత్తముల ఆదరణ మరింత లభించడంతో..! యధేచ్ఛగా ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు బరితెగిస్తున్నారని స్పష్టమవుతుంది.. అందుకు నిదర్శనమే బీఆర్ఎస్ కార్యాలయం సమీపంలో, సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో, ఓ కబ్జాదారుడు అక్రమ నిర్మాణం చేపట్టినట్లు తాజా సమాచారం.. కారులో చెట్టాపట్టాలు అంటే ఊరికేనా ఏంటి..? అంటూ ఎద్దేవా చేసేవారు లేకపోలేదు.. మరోవైపు దుండిగల్ సర్వే నెం.453, 454, 323 ప్రభుత్వ భూముల్లో ఏకంగా గెస్ట్‌హౌస్‌లు నిర్మించారని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదులు.. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతుంది.. గతంలో తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కబ్జాలు అంటూ "పెన్ పవర్" దినపత్రికలో వార్తను ప్రచురించినా ప్రయోజనం శూన్యం.. అయినా విడ్డూరం కాకపోతే..! రెవెన్యూ యంత్రాంగానికి సర్కారు భూములు కాపాడేంత తీరిక ఎక్కడుందని విమర్శలు చేస్తున్నారు.. అసైన్డ్, లావణ్య పట్టాలు, పలు రకాలుగా లబ్ధిదారులకు కేటాయించిన ప్రభుత్వ భూములు..! రైతులవద్ద ఉన్నట్టు లేదు, ప్రభుత్వం పరిరక్షిస్తున్నట్టూ లేదు.. జిల్లా యంత్రాంగమే కామ్‌గా ఉంటే కాపాడేదెవరో..?

-2లో



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ సర్వే నెం.323,453,454 ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం..
- అసైన్డ్, లావణ్య పట్టా 10 ఎకరాలు ప్రభుత్వ భూముల్లో అక్రమ గెస్ట్‌హౌస్ నిర్మాణాలు..
- గత ఆగస్టులో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..
- ఓ జాతీయ పార్టీ ప్రజాప్రతినిధి అనుచరుడు అయినందునే అతనికి రెవెన్యూ సహకారం..
- రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోకుండా ఒత్తిడి, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్..
- సదరు ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకుని కబ్జాదారుడిపై కేసు నమోదు చేయాలి..
- ప్రభుత్వ భూములు ఫలహారం.. సోమవారం ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు చేసిన సతీష్..
- కాకులను కొట్టి గద్దలకు పెడుతున్న రెవెన్యూ యంత్రాంగం అంటూ విమర్శలు..
- సర్కారు భూములు స్వాధీన పరచుకోవడం అంటే ఇదేనా..? కలెక్టర్ గారు..!!
- కబ్జాదారులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ వ్యవస్థ.. కాదంటారా..?

# ఓటర్ నమోదుకై.. అవగాహన కల్పించండి..



- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్‌లతో వీడియో సమావేశం..
- స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఓటరు నమోదు శాతాన్ని మరింత పెంచాలని సూచించారు..
- 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్ నమోదుకి అవగాహన కల్పించాలి..
- జిల్లా అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల అధికారి..

-3 లో

# ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట..

# అంగన్‌వాడీల ఆందోళన..

- ఏఐటియుసి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కమిషనర్‌కి వినతిపత్రం..
- పదోన్నతి పొందిన అంగన్‌వాడీ టీచర్‌లకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని ఆవేదన..
- మంత్రి సీతక్క మొదటి సైన్‌తో జనవరి 2024న వేతనాలు రూ. 7800 నుండి 13650 పెంచారు..
- గత 5 నెలల నుండి రావాలిసిన పూర్తి వేతనం ఇవ్వకుండా సగం వేతనం ఇస్తున్నారు..
- సోమవారం మధురానగర్ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మినీ అంగన్వాడీ టీచర్స్ నిరసన..
- అంగన్వాడీ కేంద్రంలో అందించే పప్పు చింతపండు నూనె, గుడ్లు నాణ్యత లేవని ఆరోపించారు..

-3 లో




# రూ.100 కోట్లు విలువైన..!! ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్‌లు..!!



## రైతులను మోసం చేసి రూ.100 కోట్లు విలువైన ప్రభుత్వ భూమి కబ్జా..?

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేసిన అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 323 (H.no:15-13/2) సర్వే నెంబర్ 453 (H.no:15-23/1)లో 10 ఎకరాల అసైన్డ్ లావణ్య పట్టా భూములు ఎన్‌ఓసి లేకుండానే స్థానికంగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులకి మోసం చేసి దాదాపు 100 కోట్ల విలువైన స్థలంలో రెండు ఫామ్ హౌస్‌లు నిర్మించుకొని కిరాయికి ఇచ్చుకుంటూ దర్జాగా అనుభవిస్తున్న, ఓ జాతీయ పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని సతీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.. ఎన్‌ఓసి లేకున్నా అమ్మకాలు, కొనుగోలు ఏ విధంగా జరుగుతాయని ప్రశ్నించారు.. అంతేకాకుండా ఎన్‌ఓసి ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే గెస్ట్ హౌస్ నిర్మాణం, ప్రభుత్వ భూమి కిరాయికి ఇచ్చుకోవడం, ప్రభుత్వ భూమిలో అనుమతులు నిర్మాణానికి హౌస్ నెంబర్ కేటాయించిన స్థానిక సంస్థలు.. ఈ విధంగా ఈ నాయకుడు గతంలో టిఆర్ఎస్‌లో ఉండగా దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమి రైతులను బెదిరించి ఆక్రమించుకొన్నారని ఆరోపించారు.. అక్రమ నిర్మాణాలతో వ్యాపారం చేయడంపై, గెస్ట్‌హౌస్ నిర్మాణంపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని ఫిర్యాదు దారులు కోరారు.. ప్రభుత్వ భూమి కబ్జాదారుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. గతంలో 12 ఆగస్టు 2024న ఫిర్యాదు చేసినప్పటికీ..! దుండిగల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోక పోవడానికి ప్రధాన కారణం..? ఒక జాతీయ పార్టీ ప్రజా ప్రతినిధికి వత్తాసు పలుకుతూ, అధికారులు చర్యలు తీసుకోకుండా ఒత్తిడి తెస్తూ కబ్జాదారులకి మద్దతు పలుకుతున్న వైఖరిపై మరొకసారి పది ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ గెస్ట్‌హౌస్ నిర్మాణం..! వక్రమార్గంలో ఇంటి నెంబర్ పొందడం తదితర అంశాలపై విచారణ జరిపి, ప్రభుత్వ భూముల్లో గెస్ట్‌హౌస్‌ను తక్షణమే కూల్చివేసి, ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. సదరు ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు పెట్టాలని అన్నారు.. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టిన కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని..! సోమవారం ప్రజావాణిలో మరొకసారి పిర్యాదు చేసినట్లు సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, అమలేశ్వరి, చందు, కుమార్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి, అశోక్, ప్రేమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..






- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో రూ.100 కోట్లు విలువైన ప్రభుత్వ భూములు, పెద్దమనుషులుగా చెలామణీ అవుతున్న కబ్జాదారుల ఆక్రమణలో, గెస్ట్‌హౌస్‌లుగా ఉన్నాయని ఫిర్యాదు దారులు ఆరోపించారు.. వివరాల్లోకి వెళ్ళితే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం

దుండిగల్ సర్వేనెంబర్ 323, 453, 454 లోని అసైన్డ్ లావణ్య పట్టాలకు చెందిన సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడుహౌ

ఓ జాతీయపార్టీ ప్రజాప్రతినిధి అనుచరుడు ఆక్రమించి అక్రమంగా గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపట్టారని గత ఆగస్టు నెలలో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు.. అందుకు కారణం ఆ ప్రజాప్రతినిధి సహకారంతో రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోకుండా ఒత్తిడి తెచ్చినట్లు ఆకుల సతీష్ ఆరోపించారు.. అందుకే గెస్ట్‌హౌస్‌లపై చర్యలు లేవని అన్నారు.. తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాదారుడుపై కేసు నమోదు చేయాలని..! సోమవారం ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు చేశారు..




# గ్రూప్-1 మెయిన్స్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్

## వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ

## అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షలు వాయిదా వేయాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో, పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు.ఇవాళ్టి నుంచి జరుగుతున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండి అని సూచించారు. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని రేవంత్ రెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.





# ఓటర్ నమోదుకై.. అవగాహన కల్పించండి..



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..






- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్‌లతో వీడియో సమావేశం..
- స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఓటరు నమోదు శాతాన్ని మరింత పెంచాలని సూచించారు..
- 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్ నమోదుకి అవగాహన కల్పించాలి..
- జిల్లా అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల అధికారి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 21:**ఓటరు నమోదు ప్రక్రియపై అర్హులైన ప్రతిఒక్కరికి అవగాన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.. సోమవారం జరిగిన స్వీప్ కార్యక్రమంపై ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోద చేసుకునేలా అవగాహాన కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో చైతన్య పరచాలని సూచించారు.. ముఖ్యంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అర్బన్ ఓటరు శాతాన్ని పెంచాలని సూచించారు.. ప్రధాన కూడళ్లు, బస్ బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పోస్టర్లు, ప్యాంప్లెట్లు, డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహాన కల్పించాలన్నారు. అన్ని విద్యాసంస్థలలో, కాలేజీల్లో ఓటరు నమోదు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. ఈ నమోదు కార్యక్రమాలను గిరిజన ప్రాంతాల్లో, ట్రైబల్ గ్రూపపుల్లో, ట్రాన్స్ జెండర్లు, వృద్దులపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, డిఆర్‌డిఓ తదితరులు పాల్గొన్నారు..

# ఐసీడిఎస్ కార్యాలయం ఎదుట.. అంగన్‌వాడీల ఆందోళన..





- ఏఐటియుసి ఆధ్వర్యంలో ఐసీడిఎస్ కమిషనర్‌కి వినతిపత్రం..
- పదోన్నతి పొందిన అంగన్‌వాడీ టీచర్‌లకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని ఆవేదన..
- మంత్రి సీతక్క మొదటి సైన్‌తో జనవరి 2024న వేతనాలు రూ. 7800 నుండి 13650 పెంచారు..
- గత 5 నెలల నుండి రావాలిసిన పూర్తి వేతనం ఇవ్వకుండా సగం వేతనం ఇస్తున్నారు..
- సోమవారం మధురానగర్ ఐసీడిఎస్ కార్యాలయం ఎదుట మినీ అంగన్వాడీ టీచర్స్ నిరసన..
- అంగన్వాడీ కేంద్రంలో అందించే పప్పు చింతపండు నూనె, గుడ్లు నాణ్యత లేవని ఆరోపించారు..

**హైదరాబాద్, పెన్ పవర్, అక్టోబర్ 21:**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మొదటి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలును ఏకకాలంలో అప్‌గ్రేడ్ చేసి జనవరి 2024లో వేతనాలు రూ.7800 నుండి 13650 రూపాయలు పెంచారని..! ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు.. సోమవారం హైదరాబాద్ మధురనగర్‌లోని ఐసీడిఎస్ కార్యాలయం ఎదుట జిల్లా నుండి వచ్చిన మినీ అంగన్వాడీ టీచర్స్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.. ఈ సందర్బంగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి ఎం.నర్సింహా, రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన మినీ అంగన్వాడీ టీచర్స్ గౌరవ వేతనాలు 5 నెలలు నుండి ఇవ్వక పోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో ఐసీడిఎస్ మినీ అంగన్వాడీ కేంద్రాలు సుమారు 3500 ఉన్నాయని..! గత 5 నెలల నుండి రావాలిసిన పూర్తి వేతనం ఇవ్వకుండా సగం వేతనం ఇస్తున్న నేపద్యంలో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. పదోన్నతి కల్పించిన ప్రభుత్వం, 5 నెలలుగా మినీ అంగన్వాడీలకు వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు.. అంగన్వాడీ కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్బంగా ఐసీడియస్ డైరెక్టర్ క్రాంతి వేస్లీ ఆందోళన కారులతో మాట్లాడారు.. ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే నెల నవంబర్ నాటికీ పెండింగ్‌లో ఉన్న ఐదు నెలలు వేతనాలు ఏరియర్స్ సుమారు 35 వేలు అందేలా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులుకు అందించే పప్పు, చింతపండు, నూనె, గుడ్లు సరఫరాపై కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఫిర్యాదు చేశారు..

తక్షణమే విచారణ జరుపుతామని తెలిపారు.. రిటైర్డ్ అయిన టీచర్స్, హెల్పర్స్‌కు పెండింగ్ లేకుండా బెనిఫిట్స్ అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతామహా లక్ష్మి, వి. మల్లికార్జున్, పార్వతి, సరోజ, అనిత, శ్రీదేవి, ముత్తమ్మ, రాజేశ్వరి, సరస్వతి, వసంత, కైక, తదితరులు పాల్గొన్నారు..

# పరీక్షా కేంద్రాలు పరిశీలించిన.. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 21:** గ్రూప్-1 పరీక్షలు నిర్వహించే, పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను తనిఖీ చేసి ఏర్పాట్లు బాగున్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు.. సోమవారం నుండి ప్రారంభమైన గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో భాగంగా ఉప్పల్‌లోని స్ఫూర్తి మహిళా డిగ్రీ కాలేజీ, వాగ్దేవి డిగ్రీ కాలేజీ, మేఘా మహిళా డిగ్రీ కాలేజీలలో ఏర్పాట్లను తనిఖీ చేసి ఏర్పాట్లు బాగున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు.. పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తూ పరీక్షా కేంద్రాలలో తిరిగి పరీక్ష గదులను, సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు.. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ షాపులను మూసి ఉంచారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు కేటాయించిన సిబ్బంది ఫోన్లను కూడా పరీక్ష గదులలోనికి అనుమంతించకూడదని స్పష్టం చేశారు.. తనిఖీలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో 17,762 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 1.30 గంటల లోపే అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. ప్రతి హాల్‌లో 24 మంది అభ్యర్థులు మాత్రమే ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. జెఎన్‌టియు కస్టోడియన్లు, పోలీసు బందుబస్తుతో ప్రతిరోజు పరీక్షా పత్రాలను తీసుకురావడం జరుగుతుందన్నారు..





# రాజకీయ లబ్ధి కోసమే గ్రూప్-1 అభ్యర్థులను రెచ్చగొట్టారు: మంత్రి జూపల్లి



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారిన గ్రూప్ 1 వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు రియాక్ట్ అయ్యారు. రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గ్రూప్ 1 విద్యార్థులను రెచ్చగొట్టాయాని మండిపడ్డారు. రాజకీయాల కోసం విద్యార్థులతో జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం (అక్టోబర్ 21) నుడా ఛైర్మన్‌గా కేశ వేణు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తుందని.. రైతు రుణమాఫీ, రైతు భరోసా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల పాలు చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల అవాస్తవాలను, ఆరోపణలను వాళ్లకు ధీటుగా తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును ఉద్యమంగా చేపట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# వరల్డ్స్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీగా హైదరాబాద్

- జాబితాలో భాగ్యనగరానికి ఐదో స్థానం
- 2033 నాటికి రీచ్ అయ్యే చాన్స్
- వివరాలు తెలిపిన గ్రోత్ హబ్స్ ఇండెక్స్
- లిస్ట్ లో నాలుగు భారతీయ నగరాలు
- ఫస్ట్ ప్లేస్ లో బెంగళూరు, మూడో స్థానంలో ఢిల్లీ, 8వ స్థానంలో ముంబై



**హైదరాబాద్ పెన్ పవర్:** సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తంగా 2033 నాటికి టాప్ టెన్ నగరాలపై అంచనా వేసింది. వరల్డ్స్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ సిటీల్లో హైదరాబాద్ కు చోటు లభించింది. సావిల్స్ సంస్థ గ్రోత్ హబ్స్ ఇండెక్స్ జీడీపీ, వ్యక్తిగత సంపద, జనాభా పెరుగుదల , వలసలను ఆధారంగా తీసుకొని అంచనా వేసి ఆర్థిక పరిపుష్టి సాధించే నగరాలను ర్యాంకింగ్ చేస్తుంది. ఈ జాబితాలో ఇండియాకు చెందిన నాలుగు నగరాలు టాప్ టెన్ లో నిలిచాయి. బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా.. ఢిల్లీ మూడో స్థానం లో నిలిచింది. హైదరాబాద్ ఐదో ప్లేస్ సాధించింది. భారత దేశ వాణిజ్య రాజధాని ముంబై 8వ ప్లేస్ లో ఉంది. భారత్ లోని నాలుగు నగరాలు 2033 నాటికి 68% కన్నా ఎక్కువ పెరుగుదలతో గణనీయమైన జీడీపీ సాధిస్తాయి. అభివృద్ధి చెందుతున్న టెక్ హబ్ లు, నైపుణ్యం కలిగిన యువత, శ్రామిక శక్తి తదితరాలు హైదరాబాద్ ను ప్రపంచ భవిష్యత్ నగరాల జాబితాలో నిలపడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. రానున్న రోజుల్లో పట్టణీకరణ మరింత పెరిగే అవకాశ ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు పట్టణాలకు వలసరావడం వల్ల ప్రతిభావంతులకు కొదవ ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేసింది.

### 2033 నాటికి వరల్డ్ టాప్ 10 నగరాలు ఇవే

| | |
|---|---|
| 1.బెంగళూరు | ఇండియా |
| 2.హొ చి మిన్ సిటీ | వియత్నాం |
| 3. ఢిల్లీ | ఇండియా |
| 4. షెన్‌జెన్ | చైనా |
| 5. హైదరాబాద్ | ఇండియా |
| 6. హెనోయి | వియత్నాం |
| 7.గ్వాంగ్‌జౌ | చైనా |
| 8. ముంబై | ఇండియా |
| 9. మనీలా | ఫిలిప్పీన్స్ |
| 10. రియాద్ | సౌదీ అరేబియా |

# ప్రాణభయంతో ఇరాన్ పారిపోయిన హిజ్బుల్లా డిప్యూటీ చీఫ్ నయీమ్ ఖాసిమ్



**హైదరాబాద్ పెన్ పవర్:**లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడుతుండడంతో హిజ్బుల్లా డిప్యూటీ సెక్రటరీ జనరల్, సెకండ్–ఇన్–కమాండ్ నయీమ్ ఖాసిమ్ ప్రాణభయంతో లెబనాన్ నుంచి ఇరాన్ పారిపోయినట్టు యూఏఈకి చెందిన 'ఇరెమ్ న్యూస్' ఓ కథనం ప్రచురించింది. నయీమ్ ఈ నెల 5నే బీరుట్‌ను విడిచిపెట్టాడంటూ ఇరాన్ వర్గాలను ఉటంకిస్తూ రాసుకొచ్చింది. లెబనాన్, సిరియా పర్యటనకు వెళ్లిన ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరగచి విమానంలోనే ఆయన బీరుట్ నుంచి ఇరాన్ చేరుకున్నట్టు తెలిపింది. ఇజ్రాయెల్ ఆయనను హత్య చేసే అవకాశం ఉందన్న ఇస్లామిక్ రిపబ్లిక్ నేతల హెచ్చరికలతోనే ఇరాన్ పారిపోయినట్టు వివరించింది. సెప్టెంబర్ 27న హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మృతి చెందిన తర్వాత ఖాసిమ్ మూడుసార్లు ప్రసంగించాడు. అందులో ఒకటి బీరుట్ నుంచి కాగా, రెండుసార్లు టెహ్రాన్ నుంచి మాట్లాడాడు. కాగా, హమాస్‌తో యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్ ఇప్పటికే పలువురు హిజ్బుల్లా నేతలను మట్టుబెట్టింది. ఈ నేపథ్యంలో నస్రల్లా మృతి తర్వాత ఖాసిమ్ క్రియాశీలకంగా మారాడు.

లెబనాన్‌లో షియాల అమల్ మూవ్‌మెంట్‌తో రాజకీయ జీవితం ప్రారంభించిన ఖాసిమ్.. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషన్ నేపథ్యంలో 1979లో దానిని వదిలిపెట్టాడు. ఆ తర్వాత హిజ్బుల్లా స్థాపనకు దారితీసిన సమావేశాల్లో పాల్గొన్నాడు. 1982లో లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ చొరబడిన తర్వాత ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ మద్దతుతో హిజ్బుల్లా ఏర్పాటైంది. 1992లో తొలిసారి పార్లమెంటరీ ఎన్నికల్లో హిజ్బుల్లా పోటీ చేసింది.

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్



**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ శాంతికుమారి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ సర్కార్ అక్టోబర్ 21న సాయంత్రం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా మంచిరేవుల గ్రామంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది ప్రభుత్వం. తెలంగాణలోని పోలీసు, అగ్నిమాపక, ఎక్సైజ్, %ట్రాఫిక్%, జైళ్లలో అమరవీరులు.. ఇతర యూనిఫాం సర్వీస్ విభాగాల పిల్లలకు ఈ స్కూల్ లో విద్య అందించనుంది . అంతర్జాతీయ మౌలిక సదుపాయాలతో ఏర్పాటు చేయనుంది.

**వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అక్టోబర్ 19న సీఎం రేవంత్ చెప్పిన సంగతి తెలిసిందే. వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పోలీస్ పిల్లల కోసం స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అన్ని ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఉండనుందని, ఫస్ట్ విడతగా 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ ప్రారంభిస్తామని చెప్పారు. పోలీసులు చేసేది ఉద్యోగం కాదని భావోద్వేగం అని అన్నారు. రాష్ట్ర సాధనలో పోలీసులకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు.

## గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన... కేటీఆర్ ఇంటి వద్ద పోలీసుల మోహరింపు

**మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రూప్–1 ఎగ్జామ్స్**

**ఇప్పటికే కేంద్రాలకు చేరుకుంటున్న అభ్యర్థులు**

**కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల ఇళ్ల వద్ద పోలీసుల మోహరింపు**



**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రూప్–1 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. గ్రూప్–1 అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో కేటీఆర్ అశోక్‌నగర్ వెళ్లే అవకాశం ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్దకు పోలీసులు భారీగా చేరుకుని మోహరించారు. పలువురి బీఆర్ఎస్ నేతల ఇళ్ల వద్ద కూడా ఇదే పరిస్థితి కనిపించింది.కాగా, నేటి నుంచి గ్రూప్–1 పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరగనుండడంతో అభ్యర్థులు ఇప్పటికే కేంద్రాలకు చేరుకుంటున్నారు. 1.30 గంటలకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల లోపలికి అనుమతిస్తారు.

## నా నరాల్లో సింహం రక్తం ప్రవహిస్తోంది.. హత్యకు గురైన బాబా సిద్ధిఖీ కుమారుడి వార్నింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:**ముంబైలో ఇటీవల హత్యకు గురైన ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్దిఖీ కుమారుడు, ఎమ్మెల్యే జీషన్ సిద్దిఖీ షాకింగ్ కామెంట్స్ చేశారు. తన తండ్రిని చంపిన హంతకులు ఇప్పుడు తనపై దృష్టి పెట్టారని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి వాటికి తాను భయపడబోనని, తన ఒంట్లో ప్రవహిస్తున్నదని సింహం రక్తమని, అది గర్జిస్తూనే ఉంటుందని చెప్పారు. బాబా సిద్దిఖీ ఈ నెల 21న హత్యకు గురయ్యారు. వారు (హంతకులు) తన తండ్రిని చంపి విజయం సాధించామని అనుకుంటున్నారని, కానీ తన తండ్రి సింహం లాంటి వారని, ఆ గర్జన తనతోనే ఉందని పేర్కొన్నారు. మార్పు కోసం, న్యాయం కోసం తన తండ్రి పోరాడారని, ఆ పోరాటం తన నరనరాల్లో ప్రవహిస్తోందని ఎక్స్ ద్వారా వెల్లడించారు. వారు తన తండ్రి ప్రాణాలు తీసుకున్నారని, కానీ అదే స్థానం నుంచి తాను గర్జిస్తానని తెలిపారు. వంద్రే ఈస్ట్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కాగా, బాబా సిద్దిఖీ హత్య కేసులో పోలీసులు ఇప్పటి వరకు పదిమందిని అరెస్ట్ చేశారు.

## యాదాద్రిలో రీల్స్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పటాన్ చెరు పీఎస్‌లో కేసు నమోదు అయ్యింది. యాదాద్రి ఆలయంలో రీల్స్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై విశ్వ హిందు పరిషత్ (వీహెచ్‌పీ) నేత సుభాష్ చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాల దెబ్బతినేలా కౌశిక్ రెడ్డి వ్యవహరించారని.. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. సుభాష్ చంద్ర ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో వివాదం జరిగిన సమయంలోనూ కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అప్పుడు పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై కేసు నమోదు కాగా.. తాజాగా యాదాద్రిలో రీల్స్ చేయడంతో కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యింది.

# నో రొమాన్స్... జంటలకు హైదరాబాద్ క్యాబ్ డ్రైవర్ వార్నింగ్... నెట్టింట వైరల్ అవుతున్న నోట్!

ప్రయాణికులు కుదురుగా ఉండాలన్న క్యాబ్ డ్రైవర్

ఒకరికొకరు ఎడంగా ఉండాలని సూచన

ఇది మీ ప్రైవేట్ స్థలం కాదు.. కాబట్టి నో రొమాన్స్ అంటూ నోట్

**హైదరాబాద్ పెన్ పవర్:**గత వారం బెంగళూరు క్యాబ్ డ్రైవర్ తాలూకు ఆరు రూల్స్‌తో కూడిన ఒక బోర్డు నెట్టింట బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ రెడిట్‌లో పోస్టయిన ఆ బోర్డు సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఇదే కోవలో హైదరాబాద్ క్యాబ్ డ్రైవర్ కు సంబంధించిన వార్నింగ్ నోట్ కూడా బాగా వైరల్ అవుతోంది.




తన క్యాబ్ ఎక్కే ప్రయాణికుల కు వార్నింగ్ ఇవ్వడం ఆ నోట్‌లో ఉంది. ముఖ్యంగా జంటలను ఉద్దేశించి దాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ నోట్‌లో డ్రైవర్... క్యాబ్ ఎక్కిన తర్వాత ప్రయాణికులు కుదురుగా కూర్చోవాలని, ఒకరికొకరు ఎడంగా ఉండాలని చెప్పడం మనం చూడొచ్చు. ప్రత్యేకంగా జంటలను ఉద్దేశించి అందులో సందేశం ఉంది. "వార్నింగ్... నో రొమాన్స్. ఇది క్యాబ్, మీ ప్రైవేట్ స్థలం కాదు. కాబట్టి దయచేసి దూరం పాటించండి. ప్రశాంతంగా ఉండండి" అని ఆ నోట్‌లో రాసి ఉంది.

ఈ నోట్‌ను మొదట 'ఎక్స్' (ట్విట్టర్)లో వెంకటేశ్ అనే యూజర్ పోస్ట్ చేశారు. ఆ తర్వాత 'హాయ్ హైదరాబాద్' అనే ఎక్స్ ఖాతా ద్వారా మళ్లీ పోస్ట్ అయింది. ఇప్పుడిది నెట్టింట నవ్వులు పూయిస్తోంది. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "ఇది క్యాబ్ ప్రయాణికులకు నైతికపరంగా అవసరమైన సందేశం" అని ఒకరు కామెంట్ చేస్తే, మరొకరు "అరె.. వీటిని బెంగళూరు, ఢిల్లీలో చూశాను. హైదరాబాద్‌లో ఇంత త్వరగా ఊహించలేదు" అని వ్యాఖ్యానించారు.

# అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం :

**హైదరాబాద్ పెన్ పవర్:**శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.

"పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.



**అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత: డీజీపీ జితేందర్**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.

## వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలంటూ

# పవన్ కల్యాణ్ కు సమన్లు




**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమల లడ్డూ కల్తీ ఇష్యూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కలియుగ దైవం వెంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ జరిగిందని.. అందులో నిషేధిత జంతు కొవ్వు వాడారని స్వయంగా ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం సంచలనంగా సృష్టించింది. ఈ క్రమంలో తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తిరుమల లడ్డూ విషయంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని న్యాయవాది రామారావు సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయోధ్యకు పంపిన లడ్డూలో కల్తీనెయ్యి వాడినట్లు

వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. తిరుమల లడ్డూ కల్తీపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానల్స్ నుండి తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవాది రామారావు పిటిషన్ పై సోమవారం (2024, అక్టోబర్ 21) విచారణ చేపట్టిన సిటీ సివిల్ కోర్టు.. ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు నోటీసులు జారీ చేసింది. తిరుమల లడ్డూ కల్తీ ఇష్యూకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చేందుకు 2024, నవంబర్ 22న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించింది.

## పోలీసుల త్యాగాలు మరవలేనివి

**హైదరాబాద్ పెన్ పవర్:**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలో అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ శాన్మోహన్ సగిలి,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ముఖ్య అతిథులుగా పాల్గొని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు నివాళు లర్పించారు... ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.శాంతి భద్రత ల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు సేవలు చిరస్మరణీయమని తెలిపారు.. తరువాత అమరవీరుల కుటుంబాలకు కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారాలు అందజేశా రు.. పలువురు జిల్లా పోలీస్ అధికారులు,అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## అతిసార బాధితులను పరామర్శించిన పవన్ కల్యాణ్



**హైదరాబాద్ పెన్ పవర్:** విజయనగరం జిల్లా గుర్లలో ప్రబలిన అతిసార బాధితులను పరామర్శించేందుకు, క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విశాఖ చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి గుర్ల గ్రామానికి రోడ్డు మార్గం ద్వారా చేరుకొని బాధితులతో మాట్లాడి, వాస్తవ పరిస్థితిని అచవ పరిశీలించారు. అంతకు ముందు వాటర్ సోర్స్ పాయింట్స్ పరిశీలించారు. తరువాత అతిసారం కట్టడికి చేపట్టిన నివారణ చర్యల మీద, ప్రస్తుత పరిస్థితి మీద, నీటి కాలుష్యం తగ్గించేందుకు భవిష్యత్తులో చేపట్టవలసిన చర్యలు మీద పవన్ కళ్యాణ్ విజయనగరం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమీక్షించారు.


## పినిపే శ్రీకాంత్ అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రెండు న్నరేళ్ల క్రితం హత్యకు గురైన వాలంటీర్, దళిత యువకుడు జనుపల్లి దుర్గాప్రసాద్ హత్య కేసును పోలీ సులు ఛేదించారు. ఈ కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి విశ్వ రూప్ కుమారుడు పినిపే శ్రీకాంత్తో పాటు పలువురు హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో మృతిడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసులో ఎలాంటి పురోగతి లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులు కేసు విచారణ చేశారు. రమేష్ అనే వ్యక్తిని పోలీసులు విచారణ చేయగా హత్య కేసులో పినిపే శ్రీకాంత్ ప్రధాన నిందితుడుగా గుర్తించారు. దీంతో తమిళనా డులోని మధురైలో తలదాచుకున్న శ్రీకాంత్ను పోలీసులు అరెస్టు చేశారు. మధురైలో పినిపే శ్రీకాంత్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్కడి న్యాయమూర్తి ముందు హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్పై ఏపీకి తరలిస్తున్నారు.

## మిత్రుని కుటుంబానికి మిత్ర బృందం ఆర్థిక సహాయం..


**హైదరాబాద్ పెన్ పవర్:** ఊహించని రీతిలో గుండెపోటుతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనాన్ని 2002-2003 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ఆర్థిక సహాయం అందించారు సాటి విద్యార్థి మిత్రులు దేవనకొండ మండలంలోని పాలకుర్తి గ్రామానికి చెందిన బి లక్ష్మన్న కొన్ని నెలల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న 2002-03 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి 60 వేల రూపాయల నగదును తనతోపాటు చదువుకున్న స్నేహితుల నుంచి సేకరించి ఆదివారం తమ కుటుంబ సభ్యులకు అందజేశారు. లక్ష్మన్నకు ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారు. లక్ష్మన్న కుటుంబం నిరుపేద కుటుంబం.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు లక్ష్మన్న కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తిరుమలేష్, సుధాకర్, బజారి, సత్య, పరమేష్ ,ప్రకాష్, హాజీ, సురేంద్ర ,అంజి, వెంకటేష్, మల్లి తదితర మిత్రులు పాల్గొన్నారు

## ఆధార్ కార్డు ఫొటో మార్చారు.. లోన్‌కొట్టేశారు....




**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. బుగ్గారం మండలం మద్దూరు మండలానికి చెందిన మంజుల నారాయణ అనే వ్యక్తి తన ఐడీలు మార్చి కొంతమంది రూ. 20 లక్షలు లోన్ తీసుకున్నారని ఫిర్యాదు చేశారు.2018 లో ఓ ప్రైవేట్ బ్యాంక్ లో గుర్తుతెలియని వ్యక్తులు ఓ ప్రైవేట్ బ్యాంకులో తన ఆధార్ కార్డులో ఫొటో మార్చి లోన్ తీసుకున్నారని ఫిర్యాదు చేశారు. నేరగాళ్లు పేరు.. పుట్టిన తేది, చిరునామాలను అలానే ఉంచి కేవలం ఫొటో మాత్రమే మార్చారు. అయితే మంజుల నారాయణ సిబిల్ స్కోరు తగ్గిందని బ్యాంకుకు వెళ్లడంతో తన పేరున ఉన్న లోన్ విషయం బయటపడిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సైబర్ క్రైం అధికారులకు ఫిర్యాదు చేశానని.. వారు స్పందించలేదంటూ.. కలెక్టర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశాడు.

## అక్టోబర్ 24న హైదరాబాద్ లోని ఈ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా బంద్



**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రేటర్ వాసులు అలర్ట్... హైదరాబాద్ కి తాగునీరు సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై పంపింగ్ మెయిన్ లీకేజీ ఏర్పడింది. ఈ క్రమంలో వాటర్ బోర్డు లీకేజీకి మరమ్మతులు చేస్తుంది. దీంతో అక్టోబర్ 24 ఉదయం 6 గంటల నుంచి 25 ఉదయం 6 గంటల వరకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు ఇవే..**

శాస్త్రిపురం, బండ్లగూడ, భోజగుట్ట, షేక్ పేట్, ఆళ్లబండ, జూబ్లీ హిల్స్, ఫిల్మ్ నగర్, ప్రశాసన్ నగర్, తట్టిఖానా, లాలాపేట్, సాహెబ్ నగర్, ఆటో నగర్, సరూర్ నగర్, వాసవి రిజర్వాయర్లు, సైనిక్ పురి, మౌలాలి, గచ్చిబౌలి, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావురి హిల్స్, స్నేహపురి, కైలాసగిరి, దేవేంద్ర నగర్, మధుబన్, దుర్గా నగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నంబర్, కిస్మత్ పూర్, గంధం గూడ, బోడుప్పల్, మల్లికార్జున నగర్, మాణిక్ చంద్, చెంగిచెర్ల, భరత్ నగర్, పీర్జాదిగూడ, పెద్ద అంబర్ పేట్

## చియాంగ్ గయే చేయన్ లాగే మూసి ప్రక్షాళన

**హైదరాబాద్ పెన్ పవర్:**చియోంగ్ గయే చేయన్ పునరుజ్జీవ పనులు 2003 అక్టోబర్ 1 న రెస్టోరేషన్ పని ప్రారంభించారు. 2005 అక్టోబర్ 1 న పూర్తి చేశారు. అంతకు ముందు వరకు వీధి వ్యాపారులు,. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనేవారు అభ్యన్తరం తెలిపారు ప్రభుత్వము వారిని ఒప్పించడం తో ఈ రివర్ కెనాల్ ఒక ప్రపంచ అద్భుత పునరుజ్జేవన ప్రాజెక్ట్ గా మారి వ్యాపార సామ్రాజ్యాలు భారీ కట్టడాలు వచ్చాయి ప్రజలు ఇక్కడ కి వచ్చి ఆహ్లాద వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తారు. ఇక్కడ లాగానే మూసి ని పునరాజ్జీవనం చేస్తాం ప్రజలను ఒప్పించి ప్రాజెక్ట్ చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## సియోల్ లో తెలంగాణ మంత్రుల పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటించింది. బృందం లో మంత్రులు పొంగులేటి , పొన్నం ప్రభాకర్ , ఎంపీ చామల కిరణ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , నగర మేయర్ , ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసి , మూసి రివర్ ఫ్రంట్ అధికారులు వున్నారు. నగరం లో మాపో లో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే వనరుల పునర్వినియోగ కేంద్రాన్ని సందర్శించారు. సియోల్ నగరపాలక సంస్థ రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనికోసం చిఇ ( వెస్ట్ టూ ఎనర్జీ ) టెక్నాలజీని వినియోగిస్తోంది. పర్యావరణం పై దుష్ప్రభావం పడకుండా నగర వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించారు. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుండి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్ ను నిర్మించబోతున్నారు. ఇటువంటివి నగరం లో నాలుగు ప్లాంట్లను నిర్మిస్తున్నారు. విధానాలను అధ్యయనం చేసి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసే అవకాశం తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తుంది.

## గ్రూప్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలిచిన అదనపు కలెక్టర్

**హైదరాబాద్ పెన్ పవర్:**కూకట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్ 1 పరీక్ష కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తసోమవారం పరిశీలించారు. వ్రాత పరీక్ష రాయలేని దివ్యాంగులలు స్క్రైబ్ లతో పరీక్ష రాసేందుకు జరిపిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పరీక్ష నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కూకట్పల్లిలో రెండు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**నిడదవోలు మండలంలో రోడ్డు ప్రమాదం, పైడిపర్రు గ్రామానికి చెందిన భార్యాభర్తలు దుర్మరణం చెందారు. నిడదవోలు మండలం గోపవరం గ్రామంలో సోమవారం దారుణం చోటుచేసుకుంది. త్రి వే హోటల్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు బెల్లంకొండ వెంకటేశ్వరరావు(60), బెల్లంకొండ దర్గ (50) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. తణుకు మండలం పైడిపర్రు గ్రామానికి చెందిన వీరు కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో జరిగే శుభకార్యానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

# సోషల్ మీడియాలో అలాంటి పోస్టులు పెడుతున్నారా..? ఇక మీరు విమానాల్లో ప్రయాణించలేరు..!

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల దేశంలో విమానాలకు బెదిరింపు కాల్స్, మేసేజ్ లు ఎక్కువయ్యాయి. గడిచిన వారం రోజుల్లోనే దాదాపు 80 విమానాలను పేల్చేస్తామంటూ బాంబ్ బెదిరింపు కాల్స్, సందేశాలు వచ్చాయి. సోషల్ మీడియాలో నకిలీ బాంబ్ థ్రెట్ పోస్టులతో విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ క్రమంలో విమానాలకు వరుస బాంబ్ థ్రెట్స్ పై కేంద్ర కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందించారు. సోమవారం (అక్టోబర్ 21) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బూటకపు బాంబు బెదిరింపుల అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. విమానాలకు నకిలీ కాల్స్ సీరియస్ ఇష్యూ అన్న రామ్మోహన్ నాయుడు.. విమానాలకు నకిలీ బాంబ్ బెదింపు కాల్స్, సందేశాలను పంపడాన్ని నేరంగా పరిగణించేలా ఏవియేషన్ చట్టాన్ని సవరించనున్నట్లు తెలిపారు. తద్వారా ఫేక్ బాంబ్ కాల్స్, మేసేజ్ లు చేసే వారిని నో ఫ్లై లిస్టులో చేర్చుతామని స్పష్టం చేశారు. దీంతో వారు విమానాల్లో ప్రయాణించలేరని




పేర్కొన్నారు. బాంబ్ బెదిరింపులకు పాల్పడుతోన్న నిందితులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారని.. దీని వెనక ఎవరు ఉన్నారో తెలుసుకునేందుకు విచారణ స్పీడప్ చేశారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఇంటెలిజెన్స్, ఐబీతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయం తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటిదాకా 75 విమానాలకు బాంబ్ బెదిరింపులు వచ్చాయని.. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు. దేశంలో విమానయాన రంగానికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడగిస్తున్నట్లు మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు.

## అయ్యో పాపం: కోతులు దాడి చేయడంతో కిందపడి మహిళ మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**కోతుల దాడి నుంచి తప్పించుకునే క్రమంలో కింద పడి ఓ మహిళ మృతి చెందింది. ఈ విషాద ఘటన తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. ఖానాపూర్ లోని విద్యానగర్ కాలనీకి చెందిన బొంగోని లక్ష్మీ (50)పై కోతుల గుంపు దాడికి ప్రయత్నించింది. దీంతో తీవ్ర భయాందోళకు గురైన లక్ష్మీ పరుగులు పెట్టింది. కోతుల దాడి నుండి తప్పించుకునే క్రమంలో ఆమె ఇంటి ఆవరణలో కిందపడింది. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే లక్ష్మీ మృతి చెందింది. స్థానికులు గమనించి కోతులను తరమగా.. తీవ్ర గాయాలతో లక్ష్మీ అప్పటికే ప్రాణాలు విడించింది. కోతుల దాడి నుండి తప్పించుకునే క్రమంలో లక్ష్మీ మృతి చెందడంతో విద్యానగర్ కాలనీలో విషాదం అలుముకుంది. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో లక్ష్మీ కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఇప్పటికైనా కోతుల బెడదను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కరెంట్ చార్జీలు పెంచొద్దు.. విద్యుత్ నియంత్రణ మండలికి కేటీఆర్ రిక్వెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్: కరెంట్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలని కోరుతూ విద్యుత్ నియంత్రణ మండలికి మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలతో కలిసి ఈఆర్సీ చైర్మన్ రంగారావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ 'రాష్ట్ర ప్రభుత్వం వివిధ పేర్లు చెప్పి 18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైంది.



ఇప్పటికే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. పారిశ్రామిక రంగానికి సంబంధించి అన్ని కేటగిరీలకు ఒకటే రేటు, గృహ వినియోగదారులకు సైతం స్థిర చార్జీల పేరుతో విద్యుత్ భారం వేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది' అని ఆరోపించారు.